ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 11.07.2026 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూజీలాండ్ లో ఆ దేశ ప్రధానమంత్రి క్రిస్టఫర్ లుక్సాన్ తో ఆక్లాండ్ లో ద్వైపాక్షిక చర్చలు జరుపుతున్నారు.

2. ప్రాజెక్ట్ 17 A కింద నిర్మించిన మహేంద్రగిరి యుద్ధ నౌకను రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ రోజు విశాఖపట్నంలో జలప్రవేశం చేయిస్తారు.

3. దేశంలో అనేక ప్రాంతాల్లో రానున్న మూడు నాలుగు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

4. ఫిఫా వరల్డ్ కప్ ఫుట్ బాల్ పోటీలో స్పెయిన్, బెల్జియంపై గెలిచి సెమీ ఫైనల్స్ కి చేరుకుంది. వింబుల్డన్ టెన్నిస్ లో మహిళల సింగిల్స్ ఫైనల్ పోటీ ఈరోజు Czechia కి చెందిన Karolína Muchová తమ దేశానికే చెందిన Linda Noskováతో తలపడతారు.

-----------------------------

**REV PM MODI-NZ VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆక్లాండ్‌లో న్యూజిలాండ్ ప్రధానితో ప్రతినిధుల స్థాయి చర్చలు జరుపుతున్నారు. గత రెండేళ్లలో, ముఖ్యంగా వాణిజ్యం, వ్యాపారం రక్షణ రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించిన ద్వైపాక్షిక సంబంధాల యొక్క అన్ని అంశాలను ఇరువురు నేతలు సమీక్షిస్తారు. ప్రధాని మోదీ తన ప్రారంభ ఉపన్యాసంలో.. తన న్యూజిలాండ్ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలలో ఒక చారిత్రాత్మక మైలురాయి అని, ఇది ఇరు దేశాల మధ్య

బంధానికి సరికొత్త వేగాన్ని ఇస్తుందని అన్నారు. నాలుగు దశాబ్దాల తర్వాత ఒక భారతీయ ప్రధానమంత్రి ఇక్కడ పర్యటించడం ఈ భాగస్వామ్యం యొక్క పెరుగుతున్న బలానికి ప్రతిబింబమని పేర్కొంటూ, న్యూజిలాండ్ ప్రజలకు నాయకత్వానికి వారి ఆప్యాయత, మద్దతుకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. స్వల్ప కాలంలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద (FTA) ప్రక్రియను ముగించడంలో న్యూజిలాండ్ చేసిన ప్రయత్నాలను ఆయన అభినందించారు.

## S/B – PM MODI

ప్రధాని లక్సన్, వారి ప్రభుత్వ నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇరు దేశాలు ఇప్పుడు ఒక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని స్థాపించడం ద్వారా భవిష్యత్తు సహకారానికి దిశానిర్దేశం చేసే ఒక ముఖ్యమైన ముందు అడుగు వేశాయని ఆయన అన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలు సముద్రయాన సంబంధాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం భద్రతను బలోపేతం చేయడంలో భారత్, న్యూజిలాండ్ కీలక పాత్ర పోషించగలవని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని, ప్రపంచ శాంతి శ్రేయస్సు కోసం సహకారాన్ని పెంపొందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యూజిలాండ్ ప్రధానమంత్రి మాట్లాడుతూ, 40 ఏళ్లలో ఒక భారత ప్రధాని న్యూజిలాండ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి అని, మోదీ పర్యటనను ఒక చారిత్రాత్మక మైలురాయిగా అభివర్ణించారు. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాల పెరుగుతున్న బలాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ద్వైపాక్షిక చర్చలకు ముందు గవర్నమెంట్ హౌస్‌లో అధికారిక స్వాగత వేడుక జరిగింది, అక్కడ ప్రధానమంత్రి మోదీకి గార్డ్ ఆఫ్ ఆనర్ సమర్పించారు. ఈ రోజు ప్రధానమంత్రి ప్రముఖ వ్యాపార, క్రీడా ప్రముఖులతో కూడా ముచ్చటించనున్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన ప్రజా సంబంధాలకు ప్రతిబింబంగా, మోదీ ఈరోజు ప్రవాస భారతీయుల భారీ సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఆస్ట్రేలియా, ఇండోనేషియాలలో తన విజయవంతమైన పర్యటనలను ముగించుకుని, మూడు దేశాల పర్యటనలో మూడవ చివరి విడతగా ప్రధానమంత్రి మోదీ నిన్న ఆక్లాండ్ చేరుకున్నారు.

**NSD**

---------------------------

**VP VISIT-BIHAR**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు బీహార్‌లోని గయలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా, అక్కడ ఉన్న 'బీహార్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్' (BIPARD) లో బీహార్ శాసనసభ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమ ప్రారంభ సమావేశాన్ని ఉద్దేశించి ఉపరాష్ట్రపతి ప్రసంగించనున్నారు.

**NSD**

---------------------------

**COAL AUCTION**

కమర్షియల్ కోల్ బ్లాక్స్ వేలం 15వ రౌండ్‌తో పాటు, 13  14వ విడతల రెండవ ప్రయత్నానికి సంబంధించిన బిడ్‌లను బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. ఈ రౌండ్లలో వేలానికి ఉంచిన 23 బొగ్గు బ్లాకులలో ఎనిమిది బ్లాకులకు మొత్తం 21 బిడ్‌లు వచ్చాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది దేశ వాణిజ్య బొగ్గు మైనింగ్ విధానంలో పరిశ్రమల మధ్య బలమైన భాగస్వామ్యాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొంది. ఈ వేలం రౌండ్‌లో మొత్తం 16 కంపెనీలు పాల్గొన్నాయి.

**NSD**

---------------------------

**MEGHWAL - MONSOON SESSION**

రాబోయే వర్షాకాల సమావేశాల ఏర్పాట్లను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రులు అర్జున్ రామ్ మేఘువాల్ డాక్టర్ ఎల్. మురుగన్ నిన్న పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో సమీక్షించారు. పార్లమెంట్ సమావేశాలు ఈ నెల 20వ తేదీన ప్రారంభమై ఆగస్టు 13వ తేదీ వరకు కొనసాగుతాయి. రాబోయే ఈ సమావేశాలలో ప్రవేశపెట్టేందుకు షెడ్యూల్ చేసిన శాసనసభాపరమైన పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించామని, అలాగే దీనికి సంబంధించి మార్గదర్శకాలను జారీ చేశామని పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**RAJNATH-MAHENDRAGIRI INDUCTION**

భారత నౌకాదళం ప్రాజెక్ట్ 17A కింద స్వదేశీ సాంకేతికతతో నిర్మించిన తన ఆరవ స్టెల్త్ ఫ్రిగేట్ మహేంద్రగిరి (F38)ని ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో తూర్పు నౌకాదళంలో ఈ రోజు చేర్చుకోనుంది. ఈ కార్యక్రమానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించనున్నారు. రక్షణ రంగంలో స్వయంసమృద్ధి స్వదేశీ యుద్ధనౌకల నిర్మాణంలో భారతదేశ ప్రయాణానికి ఇది మరొక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది. యుద్ధనౌక ప్రవేశోత్సవానికి ముందు రోజు విశాఖపట్నంలో జరిగిన 'బరఖానా' కార్యక్రమంలో నౌకాదళ సిబ్బందిని ఉద్దేశించి రక్షణ మంత్రి ప్రసంగిస్తూ, హిందూ మహాసముద్ర ప్రాంతంలో శాంతి, స్థిరత్వాలకు భారతదేశమే ప్రాథమిక హామీదారు అని తన నిశ్చితాభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు. అంతకంతకూ సంక్లిష్టంగా మారుతున్న ప్రపంచ భద్రతా వాతావరణం మధ్య దేశ సముద్ర ప్రయోజనాలను కాపాడుతున్నందుకు మువ్వన్నెల పతాకం యొక్క గౌరవాన్ని నిలబెడుతున్నందుకు భారత నౌకాదళాన్ని అభినందించారు. 'మహేంద్రగిరి' యుద్ధనౌక కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్, ఈస్టర్న్ నేవల్ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా ఇతర సీనియర్ భారత నౌకాదళ అధికారులు పాల్గొన్నారు. ఐఎన్ఎస్ మహేంద్రగిరి యుద్ధనౌకను భారత నౌకాదళానికి చెందిన 'వార్‌షిప్ డిజైన్ బ్యూరో' స్వదేశీంగా డిజైన్ చేయగా, ముంబైలోని 'మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్' నిర్మించింది. ఇది భారతదేశపు ఫ్రంట్‌లైన్ స్టెల్త్ ఫ్రిగేట్ల యొక్క సరికొత్త ఆవిష్కరణకు ప్రతీక. అత్యాధునిక రహస్య ఫీచర్లు, మెరుగైన మనుగడ సామర్థ్యం, తక్కువ రాడార్ సిగ్నేచర్ అధిక స్థాయి ఆటోమేషన్‌తో రూపొందించబడిన ఈ యుద్ధనౌక, నౌకాదళ యుద్ధానికి సంబంధించిన అన్ని కోణాలలో పూర్తి స్థాయి సముద్ర కార్యకలాపాలను నిర్వహించడానికి వీలుగా రూపొందించబడింది.

**NSD**

---------------------------

**SC-RAM TEMPLE**

అయోధ్యలోని రామాలయంలో విరాళాల దుర్వినియోగానికి సంబంధించిన ఆరోపణలపై నిష్పక్షపాతంగా, నిర్దేశిత కాలపరిమితిలోగా విచారణ జరపాలని కోరుతూ దాఖలైన పలు

పిటిషన్లను సుప్రీంకోర్టు సోమవారం విచారించనుంది. రామాలయంలో విరాళాల దొంగతనం ఆరోపణలకు సంబంధించి అరెస్ట్ అయిన ఎనిమిది మంది నిందితులలో ముగ్గురికి అయోధ్య కోర్టు జులై 7న ఒక రోజు పోలీసు రిమాండ్ మంజూరు చేసింది. స్థానిక కోర్టు గత నెల 29న నిందితులు ఎనిమిది మందికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. రామాలయానికి వచ్చిన విరాళాల దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, ఆలయ ట్రస్ట్ చేసిన అభ్యర్థన మేరకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం గత నెల 13న ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది.

**NSD**

---------------------------

**ANIL MENON- NASA ASTRONAUT**

భారతీయ సంతతికి చెందిన నాసా (NASA) వ్యోమగామి అనిల్ మీనన్, ఈ నెల 14వ తేదీన కజకిస్తాన్‌లోని బైకనూర్ కాస్మోడ్రోమ్ నుండి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ISS) ఎనిమిది నెలల సుదీర్ఘ మిషన్‌ను ప్రారంభించనున్నారు. ఆయన రష్యాకు చెందిన రోస్కోస్మోస్ సోయుజ్ MS-29 అంతరిక్ష నౌక ద్వారా కాస్మోనాట్లు ప్యోటర్ డుబ్రోవ్ అన్నా కికినాలతో కలిసి అంతరిక్షంలోకి ప్రయాణించనున్నారు. అనిల్ మెనన్ ఉక్రేనియన్ భారతీయ వలసదారుల కుమారుడు.

**NSD**

---------------------------

**EVE IMD- WEATHER**

భారత వాతావరణ శాఖ (IMD) రాబోయే మూడు నుండి నాలుగు రోజుల్లో బీహార్, ఉత్తరప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, సబ్-హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాలలో అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే, రాబోయే మూడు నుండి నాలుగు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, పశ్చిమ మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ ఈశాన్య ప్రాంతంలోని కొన్ని ప్రాంతాలలో

ఉరుములు, మెరుపులు  బలమైన గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ సంస్థ అంచనా వేసింది.

**NSD**

**---------------------------**

**MORN FIFA WORLD CUP**

ఫిఫా ప్రపంచకప్‌లో, నిన్న రాత్రి అమెరికాలోని ఇంగిల్‌వుడ్‌లో గల లాస్ ఏంజెల్స్ స్టేడియంలో జరిగిన రెండవ క్వార్టర్ ఫైనల్‌లో స్పెయిన్ 2-1 తేడాతో బెల్జియంను ఓడించి సెమీఫైనల్లో తన స్థానాన్ని ఖరారు చేసుకుంది. అంతకుముందు బోస్టన్‌లో జరిగిన మొదటి క్వార్టర్ ఫైనల్‌లో ఫ్రాన్స్ 2-0 తేడాతో మొరాకోపై ఘన విజయం సాధించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది.

**NSD**

**---------------------------**

**WIMBLEDON-WOMEN'S SINGLES**

వింబుల్డన్ టెన్నిస్‌లో, ఈరోజు లండన్‌లో జరగనున్న మహిళల సింగిల్స్ ఫైనల్‌లో చెకియా దేశానికి చెందిన కరోలినా ముచోవా తన తోటి దేశస్థురాలు లిండా నోస్కోవాతో తలపడనుంది. రేపు జరగనున్న పురుషుల సింగిల్స్ ఫైనల్ పోరులో ప్రపంచ నంబర్ 1 జాన్నిక్ సిన్నర్, జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో తలపడనున్నారు.

**NSD**

**---------------------------**

**REV PM MODI-NZ VISIT**: Prime Minister Narendra Modi is holding delegation-level talks with his New Zealand counterpart in Auckland. Both leaders will be reviewing the entire gamut of the bilateral relationship, which has seen significant progress in the last two years, especially in the areas of trade and commerce and defence. In his opening remarks, Prime Minister Modi said that his visit to New Zealand marks a historic milestone in biltaeral relations and will give fresh momentum to ties between the two countries. Mr Modi thanked the people and leadership of New Zealand for their warmth and support, saying the visit of an Indian Prime Minister after

four decades reflects the growing strength of the partnership. He appreciated New Zealand's efforts in concluding the Free Trade Agreement process in a short period and thanked Prime Minister Luxon and his government for their leadership. He said the two countries have now taken a significant step by establishing a Strategic Partnership, which will guide future cooperation. He expressed confidence that the visit would further deepen bilateral relations and enhance cooperation for global peace and prosperity. Speaking on the occasion, the New Zealand Prime Minister described Prime Minister Modi's visit as a historic milestone, marking the first visit by an Indian Prime Minister to New Zealand in 40 years. He said the two countries have made significant progress on the trade agenda and emphasised that the relationship extends beyond a proposed Free Trade Agreement. The bilateral discussions were preceded by a ceremonial welcome at the Government House, where Prime Minister Modi was accorded a Guard of Honour. Later in the day, Prime Minister Modi will also interact with prominent business and sports personalities. In a reflection of the strong people-to-people ties that exist between the two countries, Mr Modi will address a large gathering of the Indian Diaspora today. Prime Minister Modi arrived in Auckland yesterday on the third and final leg of his three-nation tour, after concluding his successful visits to Australia and Indonesia.

**COAL AUCTION**: The Ministry of Coal has opened the bids for the 15th

round of the Commercial Coal Blocks Auction, conducted along with the second attempt of the 13th and 14th tranches. The Ministry said that a total of 21 bids were received for eight of the 23 coal blocks offered in these rounds, reflecting strong industry participation in India's commercial coal mining framework. A total of 16 companies participated in the auction round.

**RAJNATH-MAHENDRAGIRI INDUCTION**: The Indian Navy is all

set to commission its sixth Project 17A indigenous stealth frigate Mahendragiri (F38) into its Eastern Fleet at Visakhapatnam in Andhra Pradesh today. The ceremony will be presided over by Defence Minister Rajnath Singh. It will mark another significant milestone in India's journey towards defence self-reliance and indigenous warship construction.

Addressing the naval personnel in Visakhapatnam during Barakhana on the eve of the commissioning ceremony, the Defence Minister reaffirmed India's stand as the primary guarantor of peace and stability in the Indian Ocean Region. Mr Singh commended the Indian Navy for safeguarding the nation's maritime interests and upholding the Tricolour amid an increasingly complex global security environment. Describing India as the largest and most responsible stakeholder in the Indian Ocean Region, the Defence Minister said ensuring peace, stability and a secure maritime environment remains India's responsibility. The Defence Minister also stressed that the nature of warfare is changing rapidly and future conflicts may take new forms. Chief of the Naval Staff Admiral Krishna Swaminathan, Flag Officer Commanding-in-Chief of the Eastern Naval Command Vice Admiral Sanjay Bhalla and other senior Indian Navy officers were present on the occasion. INS Mahendragiri, designed in-house by the Indian Navy's Warship Design Bureau and built by Mazagon Dock Shipbuilders Limited in Mumbai, represents the latest evolution of India's frontline stealth frigates. Incorporating advanced stealth features, enhanced survivability, reduced radar signature, and a high degree of automation, the warship is designed to undertake full spectrum of maritime operations in all dimensions of naval warfare.

**ANIL MENON- NASA ASTRONAUT**: Anil Menon, a NASA astronaut of Indian descent, is set to embark on an eight-month mission to the International Space Station (ISS) on 14th of this month from the Baikonur cosmodrome in Kazakhstan. He is scheduled to travel to space aboard the Roscosmos Soyuz MS-29 spacecraft along with cosmonauts Pyotr Dubrov and Anna Kikina. Born in Minneapolis to Ukrainian and Indian immigrants, Anil Menon is an emergency medicine physician and a US Space Force colonel.

**EVE IMD- WEATHER**: The India Meteorological Department (IMD) has issued an orange alert for heavy to very heavy rainfall, with isolated extremely heavy rainfall, over Bihar, Uttar Pradesh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, Tripura, and Sub-Himalayan West Bengal and Sikkim during the next three to four days. *The weather agency has predicted thunderstorms accompanied by lightning and gusty winds over*

*the Andaman and Nicobar Islands, Andhra Pradesh, Madhya Pradesh, Telangana, Karnataka, Odisha, Tamil Nadu, Puducherry, Karaikal, West Madhya Pradesh, Chhattisgarh, Jharkhand, and parts of the North Eastern region during the next three to four days.*

**MORN FIFA WORLD CUP**: In the FIFA World Cup, Spain has booked its place in the semi-finals, defeating Belgium 2-1 in the second quarter-final at Los Angeles Stadium in Inglewood, United States last night. Earlier, France advanced to the semi-finals with a comfortable 2-Nil victory over Morocco in the first quarter-final in Boston.

**WIMBLEDON-WOMEN'S SINGLES**: In Wimbledon Tennis, Czechia's Karolína Muchová will face compatriot Linda Nosková in the Women's Singles final in London today. The stage is also set for Men's Singles final tomorrow, where World No. 1 Jannik Sinner will face Germany's Alexander Zverev.

**VP VISIT-BIHAR:** Vice President C P Radhakrishnan will visit Gaya, Bihar tomorrow. During the visit, the Vice President will address the inaugural session of the Training Programme for the Members of the Bihar Legislative Assembly at the Bihar Institute of Public Administration and Rural Development there.

**MEGHWAL - MONSOON SESSION:** Minister of State for Parliamentary Affairs Arjun Ram Meghwal and Dr L. Murugan today reviewed preparations for the upcoming Monsoon Session in the Parliament House complex. The session of the Parliament will commence on 20th of this month and continue till the 13th of August. In a social media post, Mr Meghwal said, a comprehensive review of the legislative business scheduled for the upcoming session was conducted and necessary guidelines were issued.

**SC-RAM TEMPLE:** The Supreme Court would hear a batch of pleas seeking a fair and time-bound probe into the alleged embezzlement of

donations at the Ram temple in Ayodhya on Monday. On 7 July, an Ayodhya court granted one-day police remand for three of the eight accused arrested in connection with the alleged theft of donations at the Ram temple. A local court had sent all the eight accused to 14-day judicial custody on 29th of last month. On 13th of last month, the Uttar Pradesh government constituted the SIT on a request from the temple trust following allegations of misappropriation of donations received at the Ram temple.